# శ్రీరంగ నీతులు!



(రచయిత)

రచన : శ్రీ పేరూరి సుబ్రహ్మణ్యమూర్తి, బి.ఏ.

ఇటీవల ప్రభుత్వం పంచాయితీ సమితులను రద్దుచేసిన తరువాత, సమితి ప్రెసిడెంటుగా పనిచేసిన 'నాగభూషణం' చిన్నచిన్న ముక్కలయిన మండలాలకి ప్రెసిడెంటుగా చేయడం యిష్టంలేక మండలు ప్రెసిడెంటుగా పోటీచేయడం మానేసాడు.

కాని పదవి వ్యామోహం వీడలేని 'నాగభూషణం' తన హోదాకు తగిన పదవి దొరకేంతవరకు అవకాశం గురించి నిరీక్షిస్తూ ఎదురు చూస్తూన్నంతలో ఆ నియోజకవర్గం M. L. A. శ్రీనివాసరావు, పార్టీ అధిష్టాన వర్గంతో ఏవో విభేదాలు రావడంతో అతన్ని పార్టీనుండి బహిష్కరించడం వల్ల గత్యంతరంలేని శ్రీనివాసరావు M. L. A. పదవికి కూడా రాజీనామా చేయడం ఆ నియోజకవర్గం M. L. A. స్థానం కాళీ అవడం అయింది. వెదకబోతున్న తీగే కాళ్ళకు తగిలినట్లుగా ఆ కాళీ నియోజకవర్గ M. L. A. గా నాగభూషణం పోటీచేసి, నియోజకవర్గం M. L. A. గా గెలిచాడు కూడా. అంతేగాకుండా M. L. A. అయిన అనతి కాలంలోనే మంత్రి పదవిగూడా సంపాదించాడు మంత్రిగా రాజధాని హైదరాబాద్ లో ప్రమాణస్వీకారంచేసి మంత్రిగా తొలిసారిగా తన నియోజకవర్గంలో అడుగుపెట్టడంతో ఆ నియోజకవర్గం ప్రజలంతా కలిసి, సన్మానం ఏర్పాటుచేసి పెద్ద బహిరంగ సభకూడా ఏర్పాటుచేసారు.

ఆ సన్మానసభకు ఆ ప్రాంతంలోని ప్రజలంతా పిల్లా, పెద్ద, ఆడ, మగ విచక్షణలేకుండా, ఆబాలగోపాలం గూడా హాజరయ్యారు. మంత్రిపదవి పొందిన నాగభూషణ ఏం మాట్లాడుతాడో విందామనీ, మంత్రిరూపంలో చూడాలనీ ఆశతో జనాలు పెద్ద వాహినిలా హాజరయ్యారు.

మంత్రిగాక పూర్వంగూడా నాగభూషణం మీటింగంటే చాలు ప్రజలు తండోపతండాలుగా వచ్చేవారు. మీటింగు జరుగుతున్నంతసేపూ చీమ చిటుక్కుమన్నంత శబ్దంగూడా రాకుండా ఎంతో ఆశక్తితో నాగభూషణంగారి మాటలు వింటూ మైమరచిపోయేవారు వచ్చిన శ్రోతలు!

నాగభూషణం మంచి వ్యక్తి! సమయానుకూలంగా ప్రాంతాన్నిబట్టి, అప్పటి ప్రజల వాతావరణం, ఆశక్తిని గ్రహించి చమత్కార ఉపమానాలూ, సందర్భాలూ, వ్యాఖ్యానాలూ చెపుతూ మెజార్టీ ప్రజలను, వర్గాన్నీ దృష్టిలో పెట్టుకునీ సమయస్పూర్తిగా మాట్లాడుతూ ప్రజలను ఆకట్టుకొని ఆకర్షించుకొనే నైపుణ్యంగల వ్యక్తి నాగభూషణం. ఇంత చాకచక్యంగా మాట్లాడే వ్యక్తిగాబట్టే అనతికాలంలోనే మొదటిసారిగా M. L. A. గా గెలిచినా మంత్రిపదవి అధిష్ఠించాడు.



నాగభూషణంకు మంత్రిపదవి రాగానే సభలలో కొత్త విమర్శనలు మొదలుపెట్టాడు. ముఖ్యంగా తను జరిపే ప్రతి మీటింగులోనూ ప్రభుత్వాధికారుల్ని విమర్శించడం, ప్రభుత్వాది నౌకరుల్ని పబ్లిక్ మీటింగులలో ఎంత ఎక్కువగా విమర్శిస్తూంటే, అంత ఎక్కువగా ప్రజలనుండి మెప్పు, అభిమానం పొందడం జరుగుతుందనీ, నాగభూషణంగారి

అంతరంగంలోని రాజకీయం 'టెక్నిక్' కాబట్టి ప్రతి సమావేశంలోను ఎవరో ఒక ప్రభుత్వాధికారిని దుయ్యబడుతూ, ప్రభుత్వోద్యోగులు ప్రజల సమస్యలను అంతగా పట్టించుకోకుండా కేవలం తమ సమస్యలను గురించి, తన అభివృద్ధి గురించి మాత్రమే ఎక్కువగా తాపత్రయపడుతూ ప్రజల సమస్యలను గురించి అంతగా పట్టించుకోరనీ, రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో 70% వారి జీవితభత్యాలకే సరిపోవడం లేదని, మిగిలిన 30% తోనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవలసి వస్తుందని. అందుచేత తగిన విధంగా రాష్ట్రంలో అభివృద్ధి సాధించుకోలేక పోతున్నామని ప్రభుత్వోద్యోగులు ప్రజాసేవకులుగా గాకుండా ప్రభుత్వాధికారులుగానే ప్రవర్తిస్తున్నారని అందుచేత తగిన విధంగా వార్ని మందలిస్తూ మనం వారిచే పనిచేయించుకోవాలనీ నాగబూషణం పబ్లిక్ మీటింగుల్లో తరుచూ ప్రభుత్వోద్యోగుల్ని విమర్శిస్తూ మాట్లాడుతూ ప్రజలనుండి చప్పట్లు కొట్టించుకుంటుంటాడు.


అంతేగాకుండా నాగబూషణం ఉద్యోగుల నియామకాలు బదిలీలు, ప్రమోషన్‌ల విషయాలలో రికమెండేషన్సు చేయడంలోగూడా చాలా దూరంగా వుంటాడు. తప్పని పరిస్థితులలో కావలసిన వారికి రికమెండేషను చేయవలసి వస్తే మాత్రం తను స్వయంగా గాకుండా తన అనుచరులచేత, చెప్పించడం ఫోన్ చేయించడం వగైరా చేయిస్తాడు తప్ప స్వయంగా మాత్రం లెటర్సు వగైరా వ్రాయడంగాని, స్వయంగా రికమెండేషను చేయడంగాని చేయడు.

నాగబూషణం మంత్రిగారు చెప్పారనో, మంత్రిగారు ఫోన్ చేయమన్నారనో, తన అనుచరులచేత చెప్పిస్తాడు. యిది అతని మనస్తత్వం. తనుమాత్రం స్వయంగా కమిట్ అవకుండా లౌక్యంగా కార్యక్రమాలు చేయిస్తాడు. యింత రాజకీయ నైపుణ్యం వుండడంచేతనే అనతికాలంలోనే రాష్ట్రంలోని ప్రముఖ నాయకులలోను, వక్తలలోను ఒకడుగా స్థానం సంపాదించుకోగలిగాడు.

నాగబూషణం మంత్రివరుడు క్రమేపీ తన స్థాయి పెంచుకుంటూ, తన ప్రతిష్టను గూడా పెంచుకోవడం జరిగింది. నాగబూషణం మంత్రి అయిన తరువాత మునుపటి కంటే తన కుటుంబం, పిల్లలుగూడా చదువూ, సంస్కా

ELLEN
యెలెన్
IS : 325
మోటారు మరియు పంపులు
ఆంధ్ర ప్రభుత్వముచే అధికారము పొందియున్నది.

Totally Enclosed Mono Block
Manufacturers of :-
3 Phase Motors Pumps, Domastic
Pumps Mono Blocks

Open Type Mono Block
For PARTICULARS
**ELLEN INDUSTRIES**
Peelamedu, Coimbatore-641 004.
బ్రాంచి :
యెలెన్ ఇండస్ట్రీస్
7-3-177, ఘస్‌మండి, సికిందరాబాదు-3 (ఏ.పి.)

## 'ఎస్' బీడీల ఎగుమతి




కెనడా, స్విట్జర్‌లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా మున్నగు అనేక దేశాలకు మెస్సర్స్ ఎ హబీబీర్ రహమాన్ అండ్ సన్సు, గుడియాత్తం వారు ఉత్పత్తి చేయు "ఎస్" బీడీలు ఎగుమతి అవుతున్నాయి. అంతే కాదు. అనేక ఇంటర్నేషనల్ ఫైర్సులో వీటిని ప్రదర్శనములకు పెట్టారు. జర్మనీ (లిప్‌జిగ్ ఫెయిర్) స్వీడన్. బెల్జియం సింగపూరు మున్నగు దేశాలలోనే కాక అనేక ఆఫ్రికన్ దేశాలలోని ప్రదర్శనాలలో కూడా వీటిని ప్రవేశపెట్టారు. "ఎస్" బీడీలకు వారు తయారుచేసిన 20 శాల్తీలుగల సిగరెట్ పెట్టె వంటి పాకెట్లో కొత్త రూపు, అందచందాలు కూడా ఏర్పడ్డాయి.

ఆద్యంతన భవిష్యత్తులో అమెరికా, యూరోపు ఖండాలలో నాగరిక ప్రజలలో సైతం అభిమానులను పెంచుకొని 'ఎస్' బీడి సుస్థిరమైన స్థానం ఆక్రమించ గలదను నమ్మిక ఏర్పడ్డది. ప్రాచ్య ప్రాశ్చాత్య దేశాలలో లభించిన విశేష ప్రోత్సాహం దానిని దృఢపరుస్తున్నది.


రాలు సంపాదించి పెరిగారు. అంతేగాకుండా తన పెద్ద అమ్మాయి రాధకూ, పెద్దబ్బాయి ప్రసాద్‌కు వివాహం నిశ్చయం చేయడం, రాజధాని హైదరాబాద్‌లో ఘనంగా పెండ్లి ఏర్పాట్లుగూడా చేయడం జరిగింది.

ఆ వివాహ సందర్భంలో తోటి మంత్రివరులు, యం. యల్.ఏ.లు, నాయకులు, పత్రికా విలేఖరులు వగైరా పెద్ద లందరూ హాజరయ్యారు. అంతేగాకుండా ఆ శుభసందర్భంలో పత్రికా విలేఖరులతో ఇష్టాగోష్ఠి సమావేశంగూడా ఏర్పాటు చేసారు మంత్రి శ్రీ నాగభూషణం.

ఇష్టాగోష్ఠి సమావేశంలో ఓ విలేఖరి మంత్రివర్యులను ఉద్దేశించి, 'అల్లుడుగారు ఏంచేస్తుంటారు?' అని ప్రశ్నించాడు.

దానికి మంత్రి 'అల్లుడుగారు P. W. డిపార్టుమెంటులో ఇంజనీర్‌గా స్థిరపడ్డాడండీ' అని మంత్రివరుల సమాధానం.

వెంటనే మరో విలేఖరి అందుకొని, 'పెద్దబ్బాయి ప్రసాద్‌గారు ఏం చేస్తున్నారు?' అని ప్రశ్న!

దానికి నవ్వుతూ, 'I.P.S. పాసయ్యి ఈ మధ్యే డిప్యూటీ పోలీసు సూపరెంటెండెంట్‌గా జాయినయ్యాడు." అని మంత్రిగారి సమాధానం.

అంతలో మరో విలేఖరి అందుకొని, "అయ్యా! మినిష్టరుగారూ! మీకు ప్రభుత్వాధికారులంటే కిట్టదుమరీ! అందుచేతనే ఎవరో ఒక అధికారినైనా విమర్శించకుండా వుండనటువంటి మీటింగంటూ వుండదని ప్రతీతి! కాని మరి... మీరు...!

ఉద్యోగం చేస్తున్నవారినే అల్లుడుగా చేసుకున్నారు. అంతేగాకుండా మీ పెద్దబ్బాయి ప్రసాద్‌గారు పోలీసాఫీసరుగా పనిచేస్తున్నారు. దీనిని బట్టి చూస్తే మరి, మీ మాటలకి, చేతలకి పొత్తు? అని ఆ విలేఖరి తన మనస్సులోని సంశయాన్ని బయటికి తోలాడు నాలిక కరుచుకుంటూ.

దానికి మంత్రి నాగభూషణం ఓ చిరునవ్వు నవ్వి, 'మీకీ విషయంలో నా సమాధానం ఒకటే సార్! మా పదవులు నిలబెట్టుకోడానికి ప్రజలకి పలు నీతులు, సలహాలు చెప్పుతాం. అంతేగాని వాటిని మేం ఆచరించడానికి మాత్రం గాదు. అందుచేతనే వాళ్ళు ప్రజలు. మేం నాయకులం!'



అని చెప్పిన సమాధానాన్ని విన్న విలేఖరులు ఆశ్చర్యంగా తెల్లబోయి మంత్రిగారి వైపు చూస్తూ వుండగా, అంతలో ఓ నౌఖరు వచ్చి,

"భోజనాలు రెడీ సార్! దయచేయండి" అంటూ ఆర్భాటంగా ఏర్పాటు చేసిన డైనింగు హాలుకు త్రోవ చూపించాడు నౌఖరు.

విలేఖర్లు భోజనం చేస్తుండగా రేడియోలో శ్రావ్యంగా వినవస్తున్న ఓ లలిత సంగీతం!

ఎవరికి తెలియునులే-నేతల సంగతి
ఈ నేతల సంగతీ—మన నేతల సంగతీ
చెప్పేవి నీతులు—శ్రీరంగనీతులూ
నోటా నీతులకూ-నడిచే నడతలకూ
ఒకదానికి-ఒకటికొకటి పోలికలూ
పూజ్యములే!...... ||ఎవరికి||

ఈ పాటను విన్న విలేఖరులు చకచకా భోజనం పూర్తి చేసి, వాషింగ్ బేసిన్‌లో చేతులు కడుక్కొని వెళ్ళిపోయారు. ఆ మరుసటిరోజు వచ్చిన పేపర్లో 'నాగబూషణం మంత్రిగారి శ్రీరంగనీతులు" అని హెడ్డింగుతో ఫ్రంటు పేజీలో జరిగినదంతా ఏకరువు పెట్టుతూ దుయ్యబట్టిన వార్త!

ఈ వార్తను చూసిన మంత్రి నాగబూషణం సిగ్గుపడి. అప్పటినుండి జరిగే సమావేశాల్లో ఒళ్ళు దగ్గర పెట్టుకొని, ఏ వర్గాన్నీ అనవసరంగా విమర్శించకుండా అన్ని వర్గాల ప్రజలనుండి అభిమానం సానుబూతి పొందేవిధంగా మాట్లాడడం మొదలు పెట్టాడు. శ్రీరంగనీతులు మాత్రం వల్లించడం మానేసాడు.




'కథాంజలి' జన్మదిన సంచికకు మా హృదయ పూర్వకమైన శుభాకాంక్షలు !




SRI LAKSHMI INDUSTRIES
56. DEVANGA HIGH SCHOOL ROAD
(NEAR ARCHANA THEATRE)
COIMBATORE - 641 002, PHONE : 48689

Phone : 48689

శ్రీ లక్ష్మీవారి
వెట్ గ్రైండర్స్

గత
25 సంవత్సరాలనుంచీ
ప్రసిద్ధి చెందినది.